


వివరాలు మెయిన్‌లో

ప్రజాసమస్యలే మా ఎజెండా : గోదా శ్రీరాములు


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 17 జూన్ , 2025 | పేజీలు : 06


# అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్

### నాలుగు లక్షల నగదు, 3 సెల్‌ఫోన్లు, బంగారం స్వాధీనం

### డిఎస్‌పి శివరాంరెడ్డి వెల్లడి



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** గుప్తనిధులు అంటూ పాత బంగారం తక్కువ ధరకే బంగారం మల్టీ లెవెల్ మార్కెటింగ్ ద్వారా బంగారం అంటూ పలు రకాలుగా బురిడీ కొట్టించే మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ నల్లగొండ డిఎస్‌పి శివరాం రెడ్డి సూచించారు. సోమవారం పట్టణం లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ వన్ టౌన్ పట్టణ పరిధిలోని దేవరకొండ రోడ్ లో గల అనస్వి మెడికల్ షాప్ యజమాని వేముల రాజుకు ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మరొక మహిళతో కలిసి వచ్చి మందులు కావాలని అడుగుతూ ఒంగోలు జిల్లా కు చెందిన రవి బిల్డర్ గా పనిచేస్తున్నాననీ నా దగ్గర కొంత పురాతన బంగారం ఉంది, దానిని నీకు తక్కువ ధరకి ఇస్తాను అని చెబుతూ ఒక బంగారు బిళ్ళని తెచ్చి చూపించాడనీ తెలిపారు. దానిలో ఒక ముక్క తీసి పరీక్షించుకోమనగా, జువెలర్స్ షాప్ కు వెళ్లి చెక్ చేయించగా ఒరిజినల్ బంగారం అని తెలిసింది. రెండు రోజులు సమయం ఇస్తాను, ఐదు లక్షలు సర్దితే 22 తులాల బంగారం బిస్కెట్ ఇస్తానని చెప్పడంతో దీనికి సరే అని ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఆ బిస్కెట్ తీసుకొని మళ్లీ జువెలరీ షాప్ లో చెక్ చేయించుకున్నప్పుడు నకిలీ అని తెలిసిందన్నారు. దీనితో మోసపోయానని గ్రహించి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టడం జరిగిందనీ ఈ క్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం సిసిఎస్ సిఐ జితేందర్ రెడ్డి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఎస్సైతో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు డీఈఓ ఆఫీస్ వద్ద నిందితుడిని పట్టుబడినప్పుడు విచారించగా, తన పేరు బత్తుల యేసు, గుంటూరు జిల్లా, పెద్ద కాకాని అని, ఆటో నడుపుతూ జల్సాలకు అలవాటు పడి, బాగా అప్పులు చేసి, ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి, బంగారం తక్కువ రేటుకు అమ్ముతానని నమ్మించి, మభ్యపెట్టి డబ్బులు కాజేసి పారిపోవాలని నిర్ణయించుకొని వివిధ ప్రదేశాలలో నేరాలు చేయడం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కేసులో మరొక నిందితురాలు లక్ష్మీ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఏ వన్ నిందితుడి నుంచి నాలుగు లక్షల నగదు, అర గ్రాము బంగారం, ఒక సెల్ఫోన్ స్వాధీనం చేసుకుని జైలుకు పంపించడం జరిగిందని తెలిపారు.

**బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపిస్తానంటూ మోసం**

బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారం విడిపిస్తే అదే బంగారాన్ని తక్కువ ధరకు అమ్ముతానని జువెలరీ షాప్ వ్యక్తిని నమ్మించి 1 లక్ష 20000 నగదు కొట్టేసిన అంతరాష్ట్ర నిందితుడనీ ఈ నెల 13న వన్ టౌన్ పోలీసులు పాతబస్తీలో గల జువెలరీ షాప్ నిర్వహిస్తున్న చేపూరి గోపి కిషన్ ఫిర్యాదు మేరకు ఈనెల 11న ఒక వ్యక్తి ఫోన్ చేసి తన వద్దకు వచ్చి బంగారం బ్యాంకు తాకట్టులో ఉంది. మీరు డబ్బులు కట్టి విడిపిస్తే ఆ బంగారం తక్కువ ధరకు మీకు అమ్ముతాను అని ప్రకాశం బజార్లోని యాక్సిస్ బ్యాంకులో 1,20,000 అకౌంట్లో డిపాజిట్ చేయడం జరిగిందనీ తెలిపారు. బంగారం గురించి అడిగితే, ఎకౌంటు ఫ్రీజ్ అయిందని తర్వాత డబ్బులు ఇస్తానని మాయమాటలు చెప్పగా, మోసపోయానని బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ఈ క్రమంలో అతనిని పట్టుబడి చేసి, అతని గురించి విచారించగా పల్లె మధుకర్ రెడ్డి, పోచంపల్లి, మానకొండూరు మండలం, కళ్లెదా, కరీంనగర్ జిల్లా వాసిగా గుర్తించడం జరిగిందన్నారు.ఇతని వద్ద నుండి రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని, జుడీష్యల్ రిమాండ్కు తరలించడం జరిగిందని తెలిపారు.ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా కానీ నేరుగా గాని సంప్రదించి, బంగారం తక్కువ ధరకు అమ్ముతానని మాయమాటలు చెబితే, ఎట్టి పరిస్థితులలో నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దనీ ఇలాంటి విషయాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, 100కి గాని సంబంధిత పోలీస్ స్టేషన్ గాని సమాచారం అందించాలనీ సూచించారు.ఈ సమావేశంలో ఎస్ఐలు శివ, సైదులు, శంకర్, సిబ్బంది రబ్బాని, శ్రీకాంత్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.



## ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటాం

**ప్రజాపక్షం/సూర్యాపేట:** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి కె.నర్సింహా అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి కె.నర్సింహా మాట్లాడుతూ ఫిర్యాదు దారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంలో బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను అదేశించారు. ఆయన వెంట సూర్యాపేట డిఎస్‌పి ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

## పట్టణంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం...

### చెత్త సేకరణలో సిబ్బంది నిర్లక్ష్యం

### ఇబ్బందులు పడుతున్న కాలనీల వాసులు...

### కొరవడిన మునిసిపల్ అధికారుల పర్యవేక్షణ..

**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా పారిశుద్ధ్యం, చెత్త సేకరణలో సిబ్బంది పని తీరు నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. దేవరకొండ పట్టణంలోని ఎంకేఆర్ నగర్, హనుమాన్ నగర్ వార్డులలో చెత్త సేకరణ చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుందని కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త బండి రెండు, మూడు రోజులకు ఒకసారి రావడంతో ఇంట్లో చెత్త పేరుకుపోయి దుర్గందం వస్తుందని దాంతో భరించలేకపోతున్నామని, చెత్త బండి రోజు రోజు వస్తే ఇలాంటి సమస్యలు ఉండవని ప్రజలు వాపోతున్నారు. వార్డు ఆఫీసర్లకు ఫోన్ చేసి చెత్త బండి రావాలని సూచించినా ఫలితం లేదని, ఇక కాలనీలలో పారిశుద్ధ్య నిర్వహణ, మురుగు కాలువల పనితీరు దయనీయంగా మారిందని, కాలువల్లో ప్లాస్టిక్ కవర్లు చెత్తా చేదారం పేరుకుపోయి దోమలు అధికమవుతున్నాయని దీంతో ప్రజలు రోగాల బారిన పడే వీలుందని అధికారులు పట్టించుకొని పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, చెత్త సేకరణ ప్రతి రోజు చేయాలని కోరుతున్నారు.





## ప్రవేశాల కోసం మండలస్థాయిలో ఎంపిక

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్ హకింపేట, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలో 4వ తరగతి ప్రవేశం కోసం మండల స్థాయిలో ఎంపిక జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటి ఆఫ్ తెలంగాణ వారి గొడపత్రికను ఆయన ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాశాఖ ఆధ్వర్యంలో నడిపించే క్రీడా పాఠశాల ప్రవేశం కోసం ఇప్పటికే నోటఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఈనెల 16 నుండి 19 వ తేదీ వరకు మండల స్థాయిలో ఎంపిక నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల బాల, బాలికలు సంబంధిత మండల విద్యాధికారిని సంప్రదించాలన్నారు. అడ్మిషన్ల కోసం ప్రభుత్వం మొదటిసారిగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ హెచ్‌టిపిపి://టిజిఎస్ ఎస్.తెలంగాణ. జీవోవి. ఇన్ వెబ్‌సైట్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాస్థాయిలో ఈనెల 25వ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. జిల్లాస్థాయిలో ఎంపికైన బాలికలకు 9 మోటార్ క్వాలిటి టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ప్రతిభ కనబర్చిన 20 మంది బాలురు, 20 మంది బాలికలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని అన్నారు. 4వ తరగతి విద్యార్థులు 89 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని, స్టడి సర్టిఫికెట్, జనన ధృవీకరణ పత్రం, ఐదు పాస్‌ఫోటోలు, 3వ తరగతి ప్రొగ్రాస్ కార్డు, ఆధార్‌కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఎంపిక రోజున వెంట తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డిఎఫ్‌వో సతీష్‌కుమార్, డిఎవో శ్రీధర్ రెడ్డి, ఎస్సీ కార్పోరేషన్ ఎడి శ్రీనివాస్‌నాయక్, డిఆర్‌డివో వివి అప్పారావు, డిపిడివో శంకర్, డిడబ్ల్యూవో నర్సింహరావు, డిఈవో అశోక్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ బడిలో బడిలో నాణ్యమైన విద్య

ప్రజాపక్షం/కోదాడ: ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, మీ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమవారం బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కరపత్రం, ఫ్లెక్సీ, టూ వీలర్స్ బైకులు, ఆటోలతో వాయిస్ రికార్డు పెట్టి శ్రీరంగాపురం, అశోక్‌నగర్, లక్ష్మీపురం వార్డులలో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజన వసతి, మెడికల్ చెకప్, చదువుతో పాటు విద్యార్థుల సంస్కారంపై దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు ఎన్ఎంఎం మెరిట్ స్కాలర్ షిప్‌కు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దేవరాజు, బ్రహ్మానందం, ఖాజాబియా, జానకిరామ్, చిన్నప్ప, అశోక్ గౌడ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో నేడు భూభారతి రెవెన్యూ సదస్సు

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : పోచంపల్లిలో నేడు జరగనున్న రెవెన్యూ సదస్సులో గ్రామ ప్రజలందరూ పాల్గొని భూ సమస్యలకు తక్షణ పరిష్కారాలతో పాటు ఆ పరిష్కృత సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని పోచంపల్లి తహసీల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టూరిజం పార్క్ ఆవరణలో ఉదయం 9 గంటల నుంచి భూభారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ సమావేశంకు హాజరై తమరి దరఖాస్తును సమర్పించవలసిన దిగా తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/బొమ్మలరామారం : మండలంలోని సోలిపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సోలిపేట మాజీ ఎంపీటీసీ మాందాలరామస్వామి ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన వారు త్వరగా వారి ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యల అండగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, ఉపేందర్ యాదవ్, సెక్రటరీ శ్రీనివాస్, కారోబార్ భాగ్య, ఇందిరమ్మ లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలి



ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: మున్సిపల్ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 14వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా 15వ రోజు ప్రజలకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ ఇండ్లలోని కూలర్లు, టైర్లు, చెట్ల తొట్టిలలో నీరు నిల్వ ఉండు ప్రాంతాలలో మురుగునీరు చేరకుండా, దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శిథిలావస్థలో ఉండి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఇండ్లలో ప్రజలు నివసించవద్దని అన్నారు. గృహ, వాణిజ్య, వ్యాపార సంస్థల వారు తమ ఇండ్లలోని చెత్తను తడి,పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, డిఈ సత్యారావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టిఎంసి శ్వేత, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పంతంగి దశరథ, మార్కెట్ కమిటి డైరెక్టర్ దారావత్ వీరన్న, వార్డు అధికారి, శివప్రసాద్ పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించండి



ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్: జిల్లా కేంద్రంలోనూ, ఇతర నియోజకవర్గంలో పేరుకుపోయిన పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న జిల్లాలు, కొత్త రాష్ట్రం నినాదంతోటి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం సూర్యాపేటను పట్టణంను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ పోరాటాలలో పట్టణ అభివృద్ధికి, జిల్లా అభివృద్ధికి ప్రజా అవసరాలకు కొన్ని ప్రాజెక్టులను సాధించుకోగలిగామన్నారు. ప్రాజెక్టులు కొన్ని ప్రారంభ దశలో, కొన్ని నిర్మాణ దశలో మిగిలిపోయాయి. జిల్లా కేంద్రంలో కోట్లాది రూపాయలతో అశాస్త్రీయంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నేడు నిరుపయోగంగా మారింది. వెంటనే మార్కెట్‌ను ప్రజల సౌకర్యార్థం వివిధ అవసరాలకు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్ స్థలంలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో కూరగాయల మార్కెట్ కోసం వ్యాపారస్తులకు ప్రత్యేక మడిగలు నిర్మించి ఇవ్వాలని కోరారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రారంభించి వదిలేసిన ఐటి హబ్‌ను పునఃరుద్ధరించి ఈ ప్రాంత నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించాలని కోరారు. పరిశ్రమలకు నిలయంగా ఉన్న హుజూర్‌నగర్‌లో మైనింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, ఇంకా పలు అంశాలపై కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## పాఠశాలలోని హరితహారం చెట్లు నరికివేసిన బిఆర్ఎస్





ప్రజాపక్షం/నూతన్‌కల్: హరితహారం కార్యక్రమంలో భాగంగా గతంలో ఒక్కహేమ్లాతండా ప్రాథమిక పాఠశాలలో నాటిన మొక్కలు నేడు వృక్షాలయ్యాయి. విద్యార్థులకు చల్లని నీడనిస్తూ ఆహ్లాదాన్ని పంచుతున్న చెట్లను బిఆర్ఎస్ నాయకులు తమ స్వలాభం కోసం జెసిబిలతో కూలగొట్టి వాటిని బొగ్గుబట్టీల వారికి అమ్ముకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పాఠశాల ఆవరణలోని రెండు పెద్ద చెట్లను గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పాతులోతు నాగు, గుగులోతు నాగరాజులు అక్రమంగా వాటిని జెసిబిలతో కూలగొట్టారు. అనంతరం రెండు చెట్లను బొగ్గుబట్టీల వ్యాపారులకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. పాఠశాలలోని విద్యార్థులకు నీడనిచ్చే ఆహ్లాదాన్ని పంచుతున్న చెట్లను ఎందుకు కూలగొట్టారని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నించగా మా ఇంటి పక్కనే ఉన్న చెట్లను మా ఇష్టం వచ్చినట్లు నరుకుతాం, మీరు ఎవరు మాకు చెప్పడానికి అంటూ ఎదురుదాడికి దిగారు. దీంతో స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు తహసీల్దార్, ఎంపీడీవో, మండల విద్యాధికారితో పాటు పారెస్టు అధికారులకు ఫిర్యాదు చేశారు. పాఠశాలలోని చెట్లను నరికిన వారి పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు.

## కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భువనగిరి మండలంలోని వీరవల్లి గ్రామంలో సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి తాసిల్దార్ అంజిరెడ్డి మాట్లాడుతూ రైతులు తమ భూ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని అందుకోసం భూభారతి రెవెన్యూ చట్టం పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు కంచి మల్లయ్య, సర్పంచ్ తంగళ్ళపల్లి కల్పన శ్రీనివాస్ చారి, గ్రామ రైతులు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతువేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభం

ప్రజాపక్షం/మునగాల: ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న దశలో రైతులు అధికారుల నుండి అనేక సందేహాలను రైతు నేస్తం కార్యక్రమం ద్వారా తెలుసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలోని 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంను ఆమె ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయ అధికారులు ప్రతిరోజు రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వారి సమస్యలను తీర్చాలని కోరారు. ఆమె వెంట కోదాడ ఆర్డీవో సూర్యానారాయణ, డిప్యూటి సిఇవో శిరీష, కోదాడ వ్యవసాయాధికారి యల్లయ్య,మండల వ్యవసాయశాఖ అధికారి బంగారాజు, నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కాసర్ల కోటయ్య, ముస్కుల సైదిరెడ్డి, ఉప్పల జానకిరెడ్డి, వేనేపల్లి వీరబాబు, సైదులు పాల్గొన్నారు.

## కీసర శంభయ్య సేవలు మరువలేనివి



ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు): సిపిఐ సీనియర్ నాయకులు, నారాయణపురం మత్స్యసొసైటీ చైర్మన్ కామ్రేడ్ కీసర శంభయ్య పార్టీకి, మత్స్య సొసైటి సంఘానికి చేసిన సేవలు మరువలేనివని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం శంభయ్య దశదిన కర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంభయ్య లేని లోటు పార్టీకి, సొసైటీకి, వారి కుటుంబానికి తీరని లోటని, నిరంతరం ప్రజల మధ్య ఉండి నిస్వార్థంగా పనిచేస్తూ తోటివారి కష్ట సుఖాలాలలో పాలు పంచుకొని పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తూ అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. నేటి యువతరం వారి స్ఫూర్తితో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ సంతాప సభలో మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, మండల కార్యవర్గ సభ్యులు కీసర వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి ఉపేందర్, మామిడి వెంకయ్య, కందుకూరి శ్రీను పాల్గొన్నారు.

## 19న స్పోర్ట్స్ స్కూల్ మండల స్థాయి ఎంపిక

### ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు

ప్రజాపక్షం/కోదాడ: 2025/26 సంవత్సరానికి గాను 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని, విద్యార్థులు మండల స్థాయి ఎంపిక ఈనెల 19న గురువారం ఉదయం పది గంటలకు కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఎస్‌కె సలీంషరీఫ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి 4వ తరగతి ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. హకింపేట, కరీంనగర్, అదిలాబాద్ ఉన్న క్రీడా పాఠశాలలకు మూడు అంచెల్లో ఎ ంపిక విధానం ఉంటుందని, 19న మండల స్థాయిలో ఎంపిక, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జూన్ 23 నుండి 26వ వరకు అందులో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయికి, జూల్ 1 నుండి 5వ తేదీ వరకు రాష్ట్రస్థాయి ఎంపిక జరుగుతుందని, హకింపేటలో బాలురకు 20సీట్లు, బాలికలకు 20 సీట్లు, కరీంనగర్‌లో బాలురకు 20సీట్లు, బాలికలకు 20సీట్లు, అదే విధంగా అదిలాబాద్‌లో బాలురకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు మొత్తం 120 సీట్లకు ఈ ఎంపిక జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## రోడ్లపై బహిరంగంగా వ్యర్థాలు పడేసిన వారికి ఫైన్ విధింపు

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో ప్రధాన రహదారి వెంట ఆనుకొని ఉన్న కిరాణం , మటన్, చికెన్ షాపులను సోమవారం మున్సిపాలిటీ అధికారులు తనిఖీ చేశారు. కిరాణం , మటన్ ,చికెన్ షాపు వారు కొందరు మాంసము నుండి వచ్చే వ్యర్థాలను రోడ్ల వెంట పోయడం , కొన్ని మాంసం ,చికెన్ వ్యాపారస్తులు రోడ్డుపై పెట్టి వ్యాపారం నిర్వహించడంతో వారికి 4వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఇకపై ఎవరైన రోడ్లపై వ్యర్థాలను చల్లిన , రోడ్ల మీదపెట్టి వ్యాపారం నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ , బిల్ కలెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ వరం



**ప్రజాపక్షం/చండూరుః** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరమని చండూరు మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం అన్నారు. మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మండలంలోని ఇడికూడకు చెందిన బోయపల్లి కల్పన , గౌని భాగ్యమ్మ కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కలును సోమవారం లబ్ధిదారులకు చండూరులో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు తిప్పర్తి రాములు , తుమ్మలపల్లి దేవస్థానం డైరెక్టర్ బోయపల్లి రాములు , కాంగ్రేస్ పార్టీ నాయకులు పంతంగి గిరి గౌడ్ , మాజీ సర్పంచ్ మేకల వెంకన్న , తిప్పర్తి పాండు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సైబర్ నేరాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని షీ టీం ఏఎస్ఐ తబిత అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని రైతు వేదిక వద్ద రైతులకు సైబర్ నేరాలపై ఆమె అవగాహన కల్పించారు. కొంతమంది ఫోన్ చేసి రైతు భరోసా, రుణమాఫీ జరిగిందా జరగలేదా అని అడిగి బ్యాంక్ ఖాతా నెంబర్లు అడిగితే ఇవ్వవద్దని ఆమె తెలిపారు. బ్యాంక్ నెంబర్లు ఇవ్వడం వల్ల నష్టపోయే అవకాశం ఉందని, ఖాతాలో డబ్బు జమా కాకుంటే నేరుగా వ్యవసాయాధికారిని నేరుగా కలిసి మాట్లాడాలన్నారు. రైతులను మోసగించే వారున్నారని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హోంగార్డు రవీందర్ ఉన్నారు.



## పిల్లలు బడిలో ఉండాలి పనిలో కాదు



**ప్రజాపక్షం/కోదాడ:** బడి ఈడు పిల్లలు పనిలో ఉండకూడదని, బడిలో ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య అన్నారు. సోమవారం ఉదయం కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూనల అనే అంశంపై నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. పిల్లల రక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలు తెచ్చాయని, అందులో బాలికార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం ఒకటన్నారు. పిల్లలను పనిలో పెట్టుకుంటే యాజమానులపై చట్టపరమైన చర్యలుంటాయని, పిల్లలను పనిలో పెట్టుకున్న వారికి లేబర్ అధికారులు జరిమానాలు విధిస్తారని అన్నారు. పిల్లలు ఏదైనా ప్రమాదంలో ఉంటే 1098 హెల్ప్ లైన్ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. పిల్లలు సెల్‌ఫోన్స్‌కు దూరంగా ఉండాలన్నారు. పొక్సో చట్టం, బాలకార్మిక నిర్మూలన, బాల్య వివాహల నియంత్రణ చట్టం, విద్యాహక్కు చట్టం, బాలల హక్కుల రక్షణ చట్టాలు అనేకం ఉన్నాయని, మీరు చట్ట పరిధిలో చట్టాలకు లోబడి నడుచుకుంటే భవిష్యత్ బాగుంటుందన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ లీగల్ అవేర్‌నెస్ ప్రొగ్రాంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్ సత్యనారాయణ, అడిషనల్ పిపి సిలివేరు వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శేషారత్నం, హైస్కూల్ హెచ్‌ఎం మార్కేండేయ, న్యాయవాదులు గట్ల నర్సింహరావు, హేమలత, మందా వెంకటేశ్వర్లు, వెంకటాచలం, దొడ్డా శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మందకృష్ణ, సినీ నటుడు ఆర్.నారాయణమూర్తికి సన్మానం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్న మంద కృష్ణ మాదిగను భువనగిరి మాజీ జడ్పీటీసీ సందెల సుధాకర్ హైద్రాబాద్‌లో తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే సినిమ నటుడు ఆర్.నారాయణ మూర్తిని ఘనంగా సన్మానించి వారితో ఆప్యాయంగా మాట్లాడడం జరిగింది. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ తెలుగు రాష్ట్రాలలో ప్రజలను చైతన్యం చేసి ప్రజా సమస్యలపై అనునిత్యం పనిచేసే ఎన్నో సమస్యలకు పరిష్కారం వెతికాడని అలాంటి గొప్ప వ్యక్తికి పద్మశ్రీ రావడం చాలా సంతోషమని ఆయన చెప్పారు. అదేవిధంగా సినిమా నటుడు దర్శకుడు ఆర్ నారాయణ మూర్తిని కూడా పేద ప్రజల తరపున ఎన్నో సినిమాలు తీసి ప్రజలను చైతన్యం చేశాడని అనునిత్యం ప్రజల కోసం సినిమాల ద్వారా ప్రజల యొక్క అభివృద్ధికి పాటుపడతాడని చెప్పారు. తెలుగు రాష్ట్రాలలో సినీ రంగంలో ఎనలేని సేవ చేసివ్రని సూర్యుడిగా ప్రజలకు పరిచయం ఉన్న గొప్ప నటుడుగారాణిచ్చాడని ప్రజలు వారి బాటలో నడిచి ప్రజలను చైతన్య పరచాలని సూచించారు.

## టియుసిఐ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గ హక్కులను గొడ్డలిపెట్టు లాంటివని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ వద్ద నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 21, 22 తేదీలలో జరిగే టియుసిఐ రాష్ట్ర ప్రథమ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవసారి అధికారంలోకి వచ్చిన మతోన్మాద బిజేపి ప్రభుత్వం మతం పేరుతో, కులం పేరుతో ప్రజలను విడదీస్తూ ఫాసిస్టు విధానాలను అనుసరిస్తుందని దుయ్యబట్టారు. 21, 22 తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభలకు కార్మికులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, ఐతరాజు వెంకన్న, సాహెబ్ హుస్సేన్; జక్కుల శేషగిరి, శ్రీను, నగేష్ పాల్గొన్నారు.

## పిల్లల విద్యకు మొదటి స్టేజీ అంగన్‌వాడీ

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** పిల్లల విద్యకు మొదటి మొట్టు అంగన్‌వాడీ అని సిడిపివో శ్రీజ అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మ ఒడి అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. మూడు సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని అన్నా రు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందుతుందన్నారు. ఆడుతూ పాడుతూ చదువు నేర్చుకుంటారని, ప్రతి తల్లిదండ్రులు మూడు సంవత్సరాలు నిండిన తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సూపర్‌వైజర్లు ఖైరున్నిషా, అనురాధ, పంచాయతీ కార్యదర్శి దుండి రమేష్, అంగన్‌వాడీ టీచర్లు కల మ్మ, మంగమ్మ, మాధవి, ఉమా, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.






## పదేండ్లు ఆలేరును ఆగం చేసిండ్రు

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** పదేండ్లు ఆలేరు నియోజకవర్గం ఆగం చేసిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటారని మండల మహిళా అధ్యక్షురాలు ధానావత్ సునీత నాయక్, హాజీపురం మాజీ సర్పంచ్ కవిత వెంకటేష్ గౌడ్, రామలింగంపల్లి మాజీ సర్పంచ్ యంజాల కళా సత్యనారాయణ అన్నారు మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలేరును అభివృద్ధి చేస్తూ ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారు ఆలేరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి వారికి కనబడటం లేదా అని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదగిరిగుట్ట పరిధిలోమెడికల్ కాలేజీ నిర్మించొద్దా అన్నదాతలు ఆనందంగా ఉండటం ఇష్టం లేదా బడుగులకు నాణ్యమైన విద్య అందొద్దా గొంగిడి దంపతులు బహిరంగ ప్రకటన చేయాలి వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మమాట -అంగన్‌వాడీ బాట



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని ఆలగడప అంగన్‌వాడి కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని సీడీపీవో రేఖల మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ ఎస్.రాధిక మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అంగన్‌వాడి కేంద్రంలో ప్రైవేట్‌కు ధీటుగా ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ మెటీరియల్స్ సప్లయ్ చేయడం జరిగిందని, అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్య, పౌష్టికాహారం అందించడం జరుగుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మౌలానాయక్, సూపర్‌వైజర్ రాధిక, ఉపాధ్యాయులు నవీన్, మమత, మంగమ్మ, అంగన్‌వాడి టీచర్లు సైదాబి, అరుణ, మణెమ్మ, సునీత, హెల్పర్లు సరోజన, ప్రద్యుమ్నా, తల్లులు, కిశోరబాలికలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ప్రజాపక్షం/చండూరుః** కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ అన్నారు. సోమవారం చండూరులో బిజెపి ముఖ్య కార్యకర్తల సమవేశం పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ , అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. 11 సంవత్సరాల మోడీ పాలనలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు , జిల్లా కౌన్సిల్ సభ్యుడు నకిరెకంటి లింగస్వామి ,భూతరాజు శ్రీహరి, సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు , సామ వెంకట్‌రెడ్డి , భూతరాజు స్వామి , సోమ శంకర్ , తడకమళ్ల శ్రీధర్, ఓంకారం , రాంశెట్టి, సాగర్, వెంకటేశం , రామకృష్ణ ,కిరణ్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## హీరో రణధీర్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, సినీ నిర్మాత బీసు చందర్ గౌడ్ వారి సతీమణి శ్రీసాయి సేవా సమితి అధ్యక్షురాలు, సీతా రామ పురంలో ఒక ప్రేమ జంట చిత్ర సమర్పకురాలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ దంపతుల కుమారుడు, సీతారామ పురంలో ఒక ప్రేమజంట చిత్ర కథానాయకుడు, సినీ హీరో బీసు రణధీర్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా మాజీ మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ హైదరాబాద్‌లో వారిని కలిసి శాల వతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు బీసు చందర్ గౌడ్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండల కేంద్రంలో ఇంది రమ్మ ఇండ్ల పట్టా పత్రాలు పొందిన మొదటి దశ లబ్ధిదారులు రాగిరు రాములమ్మ, కందడి ఇందిర ఇందిరమ్మ ఇంటి నిర్మాణం సందర్భంగా భూమి పూజ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగానీ మల్లేశం, ఇంది రమ్మ కమిటీ సభ్యులు పైల్ల దామోదర్ రెడ్డి, రంగ స్వప్న స్వామి, నోముల యాదగిరి, వేముల గణేష్, తవిటి వనజ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** బడిబాటలో భాగంగా ప్రాథమిక పాఠశాల కూరెళ్ళలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు బిజెపి జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి విధ్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాలు మిర్యాల దామోదర్, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కట్ట రమేష్, బండి ఉప్పలయ్య, సుదగాని లక్ష్మ ణ్, బోయిన మచ్చగిరి, బోయిని నాగరాజు, కందుల సంతోష్, బోయిన్ శ్రీను, కడెం నవీన్, ఉపాధ్యాయులు మౌనిక, ఆనంద్, కొంతం శ్రీను జానయ్య సురేందర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## కెమెరా దొంగతనాలను అరికట్టాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలోని లక్ష్మి ప్రసన్న ఫోటో స్టూడియోను నిర్వహిస్తున్న దత్తాయపల్లి గ్రామానికి చెందిన ద్యానబోయిన నర్సింహులుకు చెందిన నికాన్ 300 s మోడల్ గల కెమెరాను ఆదివారం రోజున గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని, మిట్ట మధ్యాహ్నం సుమారు2:00 గంటల నసమయంలో దొంగలు కెమెరాను ఎత్తుకెళ్లారని నర్సింహులు ఆవేదన వ్యక్తంచేశారు. తుర్కపల్లి మండల యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గాని,ఏ మండలంలోని ఎవరన్న గుర్తుతెలియని వ్యక్తులు ఫోటో కెమెరా అమ్మకానికి తీసుకువస్తే వెంటనే అప్రమత్తమై కెమెరా ఓనర్ ద్యానబోయిన నర్సింహులు ఫోన్ నెంబర్లకు 9949149360 8639399288




వెంటనే సమాచారం ఇవ్వగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం యూనియన్ అధ్యక్షుడు ద్యాన బోయిన రమేష్, మాజీ మండల అధ్యక్షుడు ముత్రాసిపల్లి చంద్రం, ఏశాల కృష్ణ, కొలనుపాక కొండల్, పసుల సత్యనారాయణ, కసరబోయిన నాగరాజు, సిద్దేంకి మహేష్, పబ్బోజు సురేందర్, ఆకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

**ప్రజాపక్షం/గుండాల;** రాష్ట్రంలో గ్రామ పంచా యతీ ఎన్నికలు నిర్వహించి గ్రామాలలో పేరుకుపోతున్న చెత్త నుండి గ్రామాలకు విముక్తి కలిగించాలని బిఆర్ఎస్ యువజన విభాగం ఆలేరు నియోజకవర్గ సెక్రటరీ జనరల్ అన్నెపర్తి బిక్షం అన్నారు. సోమవారం ఆయన మాట్లాడు తూ గ్రామాలలో సర్పంచ్‌లు, ఎంపిటిలు లేకపోవ డంతో గ్రామంలోని సమస్యలను ఎవరికిచెప్పాలో తెలియక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని గ్రామాలలో పారిశుద్ధ్యం, వీధి దీపాలు, కంపచెట్ల పరిస్థితి ఎక్కడవేసిన గొంగడి అక్కడ అన్న చందంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన అంటేనే స్పెషల్ అధికా రుల పాలన అని అధికారంలోకి రాగానే పంచా యతీ ఎన్నికలు నిర్వహించకుండా గ్రామాలలో స్పెషల్ అధికారుల ను ఏర్పాటు చేసి గ్రామాల వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చారని, స్పెషల్ అధి కారులను నియమించి పంచాయతీలకు ఇప్పటివ రకు నిధులు ఇవ్వకుండా గ్రామాలలో పనులు చేయకుండా, ఎన్నికలు నిర్వహించకుండా కాల యాపన చేస్తుందని ఎద్దేవాచేశారు. ఇప్పటికే 17 నెలలుగా స్పెషల్ అధికారుల పాలనలో గ్రామ పంచాయతీలు నిధులు లేక ములుగుతున్నాయని అన్నారు. తక్షణమే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించి గ్రామాలను పారిశుద్ధ్యం నుండి విముక్తి కలిగించాలని అన్నారు.

## ఫిట్‌నెస్ లేని బస్సులు నడపొద్దు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఫిట్ నెస్ లేని బస్సులను నడిపి విద్యార్థుల ప్రాణాలతో చెల గాటం ఆడవద్దని ఎన్ఎస్‌యుఐ నాయకులు సురుపంగ చందు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు స్కూళ్ళలో అధిక ఫీజులను నివారించాలని ఎన్ఎ స్‌యుఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హను మంత రావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ నాయకులు సురు పంగ చందు మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్ళలో అధిక ఫీజుల దోపిడీని అరికట్టి, ప్రభుత్వ నిబంధ నల ప్రకారం, పేరెంట్స్ కమిటీ సూచనల మేరకు ఫీజులను తీసుకోవాలని కోరారు. పుస్తకాలను స్కూళ్ళలో విక్రయించకూడదని, ఫిట్ నెస్ లేని బస్సులను నడపవద్దని చెప్పారు. ఎలాంటి అను మతులు లేని స్కూళ్లను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని, తరగతులు ప్రారంభం కాక ముందే 50 శాతం ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సంఖ్యాపరంగా బోధన సిబ్బంది లేకపోవడం, విద్యార్హత లేని వారితో విద్యా బోధనలు చేస్తు విద్యార్థుల పై జరుగుతున్న ఆర్థిక దోపిడీని అరికట్టి న్యాయమైన విద్యా హక్కు లను విద్యార్థులకు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు ఎండి.అసద్ ఉన్నారు.

## భూ భారతితో భూ సమస్యల పరిష్కారం

**ప్రజాపక్షం/డిండి;** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి కార్యక్రమంతో రైతుల భూ సమస్యలు పరిష్కారం చేసేందుకు వీలుందని రైతులు ఈ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలని డిండి తహశీల్దార్ అంబటి ఆంజనేయులు అన్నా రు. సోమవారం డిండి మండలంలో ఎర్రారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహశీల్దార్ మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి కార్య క్రమం ప్రభుత్వం రూపొందించడం జరిగిందని జూన్ 16 సోమవారంతో మండలంలో రెవెన్యూ సదస్సులు పూర్తయ్యాయని మండలంలో రెండు టీంలుగా సదస్సులు నిర్వహించామని తెలిపారు. తహశీల్దార్ టీం, డిఏవో టీం రెండు టీంలుగా



సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన తర్వాత సమస్యలకు పరిష్కారం ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ నర్సింహా, మండల సర్వేయర్ ముత్తయ్య, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.



## కెక్కిరేణి సత్యనారాయణకు పరామర్శ

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ఉమ్మడి నల్లగొండ జిల్లా పనివా రాల సంఘం నాయకులు కెక్కిరేణి సైదులు మనువడు కెక్కిరేణి శివ కుమార్‌గౌడ్ అనారోగ్యంతో మరణించాడు. ఆయన తండ్రి సూర్యా పేట మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ కుమారుడు శివకుమార్‌గౌడ్ మృతి బాధాకరమని చిత్రపటానికి గీత పనివారాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం శివకుమార్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. వారి తాత కెక్కిరేణి సైదులు గీతపనివారాల సంఘంలో క్రియశీలక పాత్ర వహించి బొమ్మగాని వెంకటయ్య సహచరుడిగా ఆయన నాయకత్వంలో పనిచేశారని గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో గీత పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిల్‌గౌడ్, నాగభూషణం, బూర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో గ్రాడ్యుయేషన్ డే



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండ లంలోని అంబాల అంగన్‌వాడీ కేంద్రంలో 5 సంవత్సరాలు నిండిన చిన్నారులకు సోమవారం సూపర్‌వైజర్ శమీమ్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల కు ప్రీ స్కూల్ పూర్తయినట్లు సర్టిఫికేట్లు, టీసీలను ఇవ్వడం జరిగింది. అదే విధంగా 3 సంవత్సరాలు నిండిన చిన్నారులను నమోదు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సూప ర్‌వైజర్ శమీమ్ మాట్లాడుతూ చిన్నారుల తల్లులకు ప్రి స్కూల్ యొ క్క ప్రాధాన్యత గురించి వివరించారు. 5 సంవత్సరాలు నిండిన వా రిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగిందని తెలిపారు. అంగన్‌వాడీటీచర్లు వసుమతి, భాగ్య, ప్రధానోపా ధ్యాయులు లింగయ్య, చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక కళాజాతర పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జూలై 5న మిర్యాలగూడ కళాభార తిలో నిర్వహించే తెలంగాణ సంస్కృతిక కళాజాతర పోస్టర్లన సోమ వారం స్థానిక జ్యోతి ఆసుపత్రిలో జేవీవీ జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వా రామారావు ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్య మంలో కళాకారుల పాత్ర ఎనలేనిదని, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను బయటి ప్రపంచానికి తెలిపిన ఘనత కళాకారు లకే దక్కిందన్నారు. జేవీవీ కళాకారుల ద్వారా అనేక సామాజిక కార్యకర్మాలను నిర్వహించిందన్నారు. అదేవిధంగా తెలంగాణ కళా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి కిరణ్ మాట్లాడుతూ జూలై 5న మిర్యాలగూడ కళాభారతిలో నిర్వహించే కళాజారతకు రాష్ట్ర వ్యాప్తంగా కవులు, కళాకారులు హాజరవుతున్నందున అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో అంకెపాక కోటేష్, కందుకూరు సుదర్శన్, ఆదిమల్ల ఎల్లయ్య, నకిరేకంటి వేణు, నల్ల శ్రీనివాస్, వర్ర వెంకట్‌రెడ్డి, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.





## పలకలు పంపిణీ

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : షాదుల్లా టీమ్ సర్వీఫ్ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అందచేశారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సునీత, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, షాదుల్లా, సాయిరాం, బాలశంకర్, అసిఫ్, వంశీ, విశాల్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## నోట్‌బుక్స్ పంపిణీ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఉమ్మడి బాపూజీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి, పాతూరి ప్రసాద్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి చేశారు. కార్యక్రమంలో పాతూరి శరత్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోపి నాయక్ అకాల మరణం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని రాజంపేట తండా గ్రామానికి చెందిన సున్నావత్ గోపి నాయక్ మూడు రోజుల క్రితం హైదరాబాదులో చదువుతున్న తనం కుమార్తె వద్దకు పోవటంతో అకస్మాత్తుగా కడుపునొప్పి రావటంతో గాంధీ హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యాడు. ఈరోజు సోమవారం రాత్రి ఆరోగ్యం క్షమించడంతో మరణించాడని బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు అందించిన సమాచారం. పోస్టుమార్టం అనంతరం అంత్యక్రియలు జరిగినాయి. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని తండావాసులు, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన పదవ తరగతి మిత్రులు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** ఆత్మకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు తోటి స్నేహితురాలు బట్టు గంగమ్మ భర్త భరత్ గత నాలుగు సంవత్సరాల అనారోగ్యంతో బాధపడుతుండగా (20092010) పదవ తరగతి మిత్రులందరి సహాయంతో సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు మల్లం నవీన్, తవిటి రాజు, వెంకటేష్ ,రాజు, ప్రభాకర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి చౌదరి జయంత్ సింగ్‌కు జ్ఞాపిక బహుకరణ



**ప్రజాపక్షం/వలిగొండ** : గత ఐదు సంవత్సరాల నుండి ఆరోగ్యకరమైన నవ సమాజం నిర్మించాలని రైతు సంక్షేమ సేవా సంఘం అహర్నిశలు రైతుల సంక్షేమం గురించి పని చేస్తున్న సంఘాన్ని కేంద్ర మంత్రివర్యులు చౌదరి జయంత్ సింగ్ గారి దృష్టికి వెళ్లడంతో వారు హైదరాబాదు వచ్చిన సందర్భంగా సంఘ సభ్యులకు ఆహ్వానించి సంఘ ముఖ్య ఉద్దేశం తెలుసుకొని అభినందించారు. ఈ సందర్భంగా రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ సంఘ సభ్యులతో కలిసి మాజీ భారత ప్రధాని గౌరవ చౌదరి చరణ్ సింగ్ జ్ఞాపకార్థం ఒక జ్ఞాపక మంత్రికి బహుకరించారు. ముఖ్యంగా రైతు బాగుంటే దేశం బాగుంటది ప్రజలు బాగుంటరు ఆహారంతోనే ఆరోగ్య పూర్వికులు పండించిన పంటలు పండిస్తూ ప్రకృతిని ప్రజలను కాపాడాలని మన తెలుగు రెండు రాష్ట్రాలలో సంఘం బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తుందని తెలిపారు. ఈ సంఘానికి కేంద్ర మంత్రివర్యులు నా సంపూర్ణ సహకారము ఉంటాదని హామీ ఇచ్చారు. మంత్రి చేతుల ఉన్న స్కిట్ డెవలప్మెంట్ ద్వారా నిరుపేదలకు దళితులకు అట్టడుగు వర్గాలకు ఆర్థికంగా ఎదగనికి నా వంతు సహకారం ఉంటదని కేంద్ర మంత్రివర్యులు చౌదరి జయంత్ సింగ్ హామీ ఇచ్చారు. వారిని కలవడం మన సంక్షేమ సంఘం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతాదని సంఘ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్, వి.అశోక్ గౌడ్, గొర్ల శ్రీనివాస్ యాదవ్, వి.విశ్వనాథ్, ఎం.ఆగమయ్య ముదిరాజ్, ఆర్.బలరాం యాదవ్, బి.శ్రీనివాస్ గౌడ్, హరికృష్ణ, ఆంజనేయులు, హుస్సేన్, బంగారు యాదవ్, శ్రీనివాస్, టి.రమేష్ నేత, యాదగిరి గౌడ్, మధు యాదవ్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్** : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యా శాఖ అధికారి కే .శ్రీనివాస్ అన్నారు. ప్రొఫసర్ జయ శంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం తిరుమలగిరి సాగర్ మండలంలోని చెంచొని తండ ప్రాథమిక పాఠశాల లోజరిగిన సమావేశంలో పాల్గొని పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థుల చేత సామూహిక అక్షరాభ్యాసాన్ని చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు, ఉపాధ్యాయుల సహకారంతో మూతపడే స్థాయి నుంచి విద్యార్థుల సంఖ్యను 20 వరకు పెంచడం జరిగిందన్నారు. అనంతరం జరిగిన పేరెంట్స్ టీచర్స్ కమిటీ సమావేశంలో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ , నోట్ బుక్స్, పెన్సిల్లు ,పెన్నులు అందజేశారు. ఎంఈఓ కృషి, పాఠశాల హెచ్ఎం సహకారంతో పాఠశాల సంఖ్య పెంపును, సొంత ఖర్చులతో పాఠశాల చుట్టూ స్టీల్ కంచెను ఏర్పాటు చేశారని విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సుహాసిని, సిఆర్పి రంగస్వామి, అంగన్వాడీ టీచర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమం



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండల కేంద్రంలో వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమం మండల ఓబీసీ మోర్చ అధ్యక్షులు చిలుకూరి రమేష్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, వికసిత్ భారత్ మండల కన్వీనర్ బానోత్ శంకర్ నాయక్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహేష్ గౌడ్ మాట్లాడుతూ 11 సంవత్సరాల పరిపాలన కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో ప్రతి ఒక్కరికీ బ్యాంక్ ఖాతా ఉండాలని జన్ దన్ యోజన పథకం ద్వారా జీరో అకౌంట్ ఇవ్వటం జరిగిందని, దేశ ఆర్థిక రంగాన్ని మెరుగు పరచటానికి ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు యాటపెంటయ్య, రాష్ట్ర గిరిజన మోర్చ అధికార ప్రతినిధి భానోత్ నరేందర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మి నారాయణ గౌడ్, కందుకూరి చెల్మయ్య సీనియర్ నాయకులు పాముల రామచేంద్రం, గొర్ల రామచెంద్రం, భినరం కనకయ్య, ఆకుల భాస్కర్, ఆకుల శ్రీను, మోత్కపల్లి భిక్షపతి, మేకల పాండు యాదవ్, రాము నాయక్, రేణిగుంట భాస్కర్, కందుకూరి వేణు, దుదుక బాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/మోటకొండూర్ ః మోటకొండూర్ మండలం మేడికుంటపల్లి పాల సంఘం చైర్మన్‌గా జక్క రాంరెడ్డి (కాంగ్రెస్) ఎన్నికైనారు.



## రైతు సంక్షేమం కోసమే రైతునేస్తం

**ప్రజాపక్షం/డిండి;** రాష్ట్ర ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రైతు నేస్తం రైతులతో ముఖాముఖి టెలి కాన్ఫరెన్స్ కార్యక్రమం సోమవారం డిండి మండలంలోని రైతు వేదికల్లో డిండి, చెరుకుపల్లి క్లస్టర్‌లలో రైతులతో వీడియో కాన్ఫరెన్స్ రైతు నేస్తం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రెహా నా మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక ముఖ్యమైన పథకాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందుతుందని అన్నారు. సాగునీటి వనరుల అభివృద్ధి, ఎరువుల, విత్తనాల సరఫరా, మార్కెట్ సదుపాయాలు, రుణమాఫీలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు వివరించారని, వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు పంటల మార్పిడి పద్దతులు అవలంభించాలని రెహానా సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ ఆంజనేయులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పరమేశ్వరి, జ్యోతి, విజయ రైతులు పాల్గొన్నారు.

## డయేరియా నిలుపుదల ప్రచారం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పానుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డయేరియా నిలుపుదల ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా ఇమేజెస్ అధికారి డాక్టర్ పద్మ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఇందులో డిఐఓ మాట్లాడుతూ మనదేశంలో ఇప్పుడున్న పరిస్థితిలో చిన్న పిల్లలలో డయేరియా సమస్య వచ్చే అవకాశాలు ఉన్నాయి కనుక ఐదు సంవత్సరాలలోపు పిల్లలున్న ప్రతి ఇంటికి ఓఆర్ ఎస్ ప్యాకెట్, జింక్ మాత్రలు పంపిణీ చేయడం జరుగినది. ఈనెల 16వ తారీకు నుంచి 30వ తారీకు వరకు వీటిని వినియోగించడం గురించి ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు. జిల్లా అంతట ఈ కార్యక్రమం జరుగుతుందని వైద్యాధికారులు సిబ్బంది ఈ విషయంలో సరియైన సూచనలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఓఆర్ఎస్ వాడకం గురించి తెలిపారు.ఒక ప్యాకెట్ను లీటర్ మంచి నీటి లో కలుపుకొని నీళ్ళ విరేచనాలు ఉన్న పిల్లలకి త్రాపాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా మాస్ మీడియా అధికారి డాక్టర్ జి తిరుపతిరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిల్ప,కృష్ణ ,డిపిఓ విష్ణు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సులు

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సులు భూభారతి చట్టం తీసుకుని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుపోయినట్లు అల్లంపూరు తాసిల్దార్ మంజుల తెలిపారు. సోమవారం మండల పరిధిలోని కోనేరు గ్రామపంచాయితీ పరిధిలో భూ సమస్యలపై ఆరు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ నెల 20 వరకు గ్రామ రెవెన్యూ సదస్సులు కొనసాగుతాయని వారు తెలిపారు. మంగళవారం నాడు కాష్‌పురం గ్రామంలో రెవెన్యూ సదస్సు గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు దుర్గా సింగ్ చూచరిత రెవెన్యూ సిబ్బంది, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## అక్షరాభ్యాసం



**ప్రజాపక్షం/మర్రిగూడ:**కె.బి పల్లి, ఎరుగండ్లపల్లి గ్రామాలలో అంగన్వాడి సెంటర్లలో సోమవారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో నూతనంగా నమోదు అయిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. సూపర్వైజర్ స్ ఎం శ్రీలత,ఎస్ యశోద,కేబి పల్లి అంగన్వాడీ టీచర్స్ విఘ్నేశ్వరి, విజయలక్ష్మి,సుగుణ ,ఎరుగండ్లపల్లి అంగన్వాడీ టీచర్స్, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# నిబద్ధతగల కమ్యునిస్టు పెరిక ప్రభాకర్



## సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం

**ప్రజాపక్షం/చింతకాని :** సీపీఐ సీనియర్ నాయకులు నేరడ గ్రామానికి చెందిన పెరిక ప్రభాకర్ నిబ్బద్ధత గల కమ్యునిస్టు అని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు.సోమవారం ఉదయం అనారోగ్యంతో పెరిక ప్రభాకర్ మృతిచెందడంతో విషయం తెలుసుకున్న భాగం నేరడ గ్రామానికి చేరుకుని ప్రభాకర్ మృతదవేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా భాగం హేమంత రావు మాట్లాడుతూ కృష్ణయ్య బ్రతికినంతకాలం ఎర్రజెండా ని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు.ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి ప్రభాకర్ పాత్ర ఎనలేనిదన్నారు. ప్రభాకర్ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జుమ్ముల జితేందర్ రెడ్డి,కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, సింగు నర్సింహారావు, మేకల నర్సింహారావు, సీఆమహాలక్ష్మి , ఏనుగు వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు , సహాయ కార్యదర్శులు దూసరి గోపాలరావు, అబ్బూరి మహేష్,జిల్లా సమితి సభ్యులు దూసరి శ్రీరాములు, నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దూసరి నేతాజీ పాల్గొన్నారు.

# రైతు నేస్తంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రైతు నేస్తం కార్యక్రమంలో అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా 1631 రైతు వేదికల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కోసం విసి యూనిట్లను ప్రారంభించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండలంలోని రఘునాథపాలెం, రాంక్యాతండా, వివిపాలెం గ్రామాల్లోని రైతు వేదికల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు శిక్షణ కేంద్రం జాయింట్ డైరెక్టర్ అభిమాన్యుడు, ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు, డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఆత్మ ఛైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్ తాతా రఘురాం, రావూరి సైదబాబు, తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరరెడ్డి, ఏఈవో ప్రతిభ, వేద వ్యాస్, శివ కృష్ణ, శిరణ్మయి, వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. అల్లిపురం రైతు వేదిక నందు నిర్వహించిన విసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ రావూరి కరుణ సైదబాబు, ఏవో కిషోర్, ఏఈవో, సంక్రాంతి నాగేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా వ్యాధిపై అవగాహన

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** డయేరియా (అతిసారం) వ్యాధిపై అవగాహన కల్పించారు. సోమవారం మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం హెల్త్ సబ్ సెంటర్‌లో స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని నిర్వహించారు. సెంటర్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కళావతి బాయి పాల్గొని మాట్లాడారు. డయేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. డయేరియా వచ్చిన వారికి కడుపునొప్పి తరచూ మల విసర్జన, నీళ్ల విరోచనాలు, వికారం, వాంతులు వంటివి లక్షణాలు ఉంటాయని తెలిపారు. డయేరియా సోకకుండా ఉండేందుకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తరచూ చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. సురక్షితమైన త్రాగునీటిని సేవించాలని, తాజాగా వండిన ఆహారాన్ని స్వీకరించాలన్నారు. ఓఆర్ఎస్ ద్రావణాన్ని సేవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ చందునాయక్, మంచు



కొండ వైద్యాధికారి బాలకృష్ణ, వివిపాలెం సబ్ సెంటర్ ఎఎన్ఎం పుష్పావతి, మౌనిక, కృష్ణయ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా డయేరియా నివారణకు సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# టియుసిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ తల్లాడ :** ఈనెల 21, 22 తేదీల్లో నిజామబాద్ జిల్లా కేంద్రంలో జరగనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం తల్లాడలో మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభల్లో ముఖ్యంగా దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు పోరాటాలు నిర్వహించేందుకు భవిష్యత్ కార్యచరణ రూపొందించటం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్. లాల్మీయా మాట్లాడుతూ దేశంలో సంఘటిత, అసంఘటిత రంగం కార్మికుల హక్కులను హరించకపోతున్న తరుణంలో ఈ మహాసభలు జరుగుతున్నారని, కార్మిక హక్కులను కాపాడుకునేందుకు కార్మికులంతా సంఘటితమై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ బహిరంగ సభలో టియుసిఐ ఆలీండియా అధ్యక్షులు అమ్రిష్ పటేల్ పాల్గొని ప్రసంగిస్తారని, 22న



ప్రతినిధుల సభ జరుగుతుందని, ఈ ప్రతినిధుల మహాసభను ఉన్నత విద్య మండలి మాజీ చైర్మన్ ఆర్.లింబ్రాది ప్రారంభిస్తారని, రాష్ట్ర మహాసభల్లో అధికసంఖ్యలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు టి.శ్రీను, రాఘవ, నారాయణ, వెంకటేశ్వర్లు, సత్యం, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితుల కోసం భూమి సర్వే



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల పరిధిలోని పెండ్లీపాకుల రిజర్వాయర్ ప్రాజెక్టు వలన ముంపునకు గురవుతున్న రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ఇండ్ల స్థలాలు ఇవ్వడం కొరకు గుమ్మడవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 86 ప్రభుత్వ భూమిలో సోమవారం తహశీల్దార్ ఎం. నరేందర్ రెవెన్యూ సిబ్బందితో కలిసి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఎస్ఐ అజ్మీర రమేష్, ఎంఆర్ఐ ఓర్సు శ్రీనివాస్, సర్వేయర్ విజయలక్ష్మి , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేలం తేదీ మార్పు

**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెంకటాపురం గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం యందు 2025/26 సంవత్సరమునకు గాను (1సంవత్సర కాలమునకు) వివిధ సామాగ్రి అమ్ముకొనుటకు టెండర్స్ తేది:17.06.2025 మంగళవారం రోజున నిర్వహించవలసి ఉండగా, కమిషనర్, దేవాదాయ ధర్మదాయశాఖ, కమిషనర్ శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట లో 17.06.2025 న అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నందున రేపటి టెండర్స్ ను తేది: 18.06.2025 బుధవారం నిర్వహించబడునని దేవస్థానం కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/యాదాద్రి :** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో భువనగిరి మాసుకుంట రైతు వేదికలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, రైతులు పాల్గోన్నారు. రైతు భరోసా నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు.

## ముఖ్యమంత్రి సందేశాలు వీక్షించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు నేస్తం కార్యక్రమం కోసం ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండలం కేంద్రంలో రైతు వేదిక లో తీన్మార్ మల్లన్న పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, తహసిల్దార్ లావణ్య, ఆర్ఐ మల్లికార్జునరావు, ఎంపీడీవో రాము నాయక్, ఎంపీఓ పద్మావతి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మాజీ జెడ్పీటిసి నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జెన్నాయికోడె నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు

**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్ :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చి న ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

